భీమరస సాల్సా
రక్తశుద్ధికి, వాయువుపోట్లకు, వాత రోగానికి అమోఘంగా పనిచేయును.
అమ్ముటకు మద్రాసులో ఏజంట్లు స్టాకిస్టులు కావలెను
CHANDI CHARAN GHOSE BROS
24, B Surendranath Banerjee Road, Calcutta

ఆంధ్రపత్రిక.

316802 The Editor,

విజయసిందూరము
రిజిష్టర్డు
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు:-ఏలూరు

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 34 No 27 THURSDAY 1st May 1947 వెల ఒకణా { Founder: K. Nageswara Rao

కలకత్తా పరిస్థితి

నానాటికీ విషమిస్తున్నది

శౌర్యం కలిగించుకోమని వైస్రాయికి ఎ. కె. ఘోష్ తంతి

కలకత్తా, ఏప్రిల్, 29: "కలకత్తాలోనూ, పరిసర ప్రాంతములలోనూ, మతకల్లోల పరిస్థితి నానాటికీ క్షీణిస్తున్నది. శాంతి భద్రతలకు పూర్తిగా భంగం కలిగింది. వర్తక వ్యాపారాలు దాదాపు బందయినవి. ఒక మాసక్రితం జరుగుతూ పరిస్థితులు ఇలా ఉన్నవి. పరిస్థితులను అదుపులో పుంచడానికి ప్రభుత్వంవారు ఏమీ చేయలేకుండా ఉన్నారు. ఈ పరిస్థితులలో శౌర్యం కలిగించుకో మలసిందిగా మిమ్మలను కోరడం కంటె అసెంబ్లీలోని కాంగ్రెస్ సభ్యులకు అన్యాయార్థం కన్పించడంలేదు," అని బెంగాల్ అసెంబ్లీ కాంగ్రెస్ పక్ష కార్యదర్శి ఎ. కె. ఘోష్ గారు వైస్రాయికి తంతి యిచ్చారు

రాజీ ప్రయత్నాలు

వంగ రాష్ట్రంలో మతకల్లోలాన్ని పూర్తిగా రూపుమాపడానికి తీసుకోవలసిన చర్యలను గురించి రాష్ట్ర ముస్లింలీగ్ కార్యదర్శి హబీబుల్లా బహారు గారు రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శితో అధికారికంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ ఉన్నారు శాంతిని నెలకొల్పడానికి హిందూ, ముస్లిం జాయింటు ప్రచారం త్వరలోనే ప్రారంభం కావలదని ఈయన నేడొక పత్రికా ప్రకటన చేశాడు.

గాంధి - జిన్నాగారల జాయింటు విజ్ఞప్తి ప్రతులను 40 వేలనూ, ప్రధాని సురవర్దీ విజ్ఞప్తి ప్రతులను 17 వేలనూ బెంగాల్ ప్రభుత్వవిమానాల సహాయంతో కలకత్తా వీధుల్లో వెదజల్లించింది. బస్సులమీదా, ట్రాములమీదా గాంధి - జిన్నా జాయింటు విజ్ఞప్తి పత్రకళ్ళను ప్రదర్శిస్తున్నారు.

స్వాతంత్ర్యోదయ ప్రకటనకు ఘంటారావం

కలకత్తా, ఏప్రిల్ 29: భారతస్వాతంత్ర్యోదయాన్ని ప్రకటించుటకు ఒక శంఖంగంటను తయారు చెయ్యడానికి బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ జాతీయ పక్ష నాయకుడు హరిదాస్ మజందార్ రు 10,000 విరాళమిస్తూ, ఈ విషయాన్ని డా॥ రాజేంద్రప్రసాద్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ, కిరణశంకరాయ్‌గార్లకు తంతి ద్వారా తెలియచేశాడు.

లండనులో అమెరికా రాయబారి లెవిసు డగ్లసుగారికి ప్రధాని ఆట్లీ విందు. పక్కనున్నవారు అండర్సను, ప్రధాని ఆట్లీ, కాంటరుబరీ ఆర్చి బిషప్, డగ్లసు, లోవిటు ప్రభుప్రుగార్లు వరుసగా నున్నారు.

ఏదోరూపంలో లీగ్‌కు పాకిస్తాన్ ఇచ్చివేయడానికి వైస్రాయి మౌంట్‌బాటన్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 ముస్లింలీగ్ ప్రతినిధులు రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనడం ఆనంభవం అనే ఇక్కడి రాజ్యాంగవేత్తలు అందరూ అభిప్రాయపడుతూ ఉన్నారు ముస్లింలీగ్ వారి సహాయ నిరాకరణ విధానమును పురస్కరించుకొని వైస్రాయి లార్డు మౌంట్‌బాటన్ ఒక ముఖ్యమైన ప్రకటన చేయనున్నాడని అభిజ్ఞవర్గాలు ఊహిస్తున్నట్లు తెలుస్తున్నది. అధికార దత్తత సాధ్యిగా జరగవలందులకు దేశములో శాంతి ఏర్పడవలెనని ఇప్పటి మతకల్లోలం సమసిపోవాలంటే ఏదో రూపంలో "పాకిస్తాన్‌ను ఇచ్చితీరాలనీ వైస్రాయి ఈ ప్రకటనలో స్పష్టం చేస్తాడని విషయజ్ఞులు అంటున్నారు.

వైస్రాయి ప్రకటనవల్ల పాకిస్తాన్ ప్రాంతాలు నిర్ణయమైనతరువాత రాజ్యాంగ పరిషత్తు పూర్తిగా, సరి కొత్త పరిస్థితులను ఎదుర్కొనవలసి వుంటుంది. కొత్త సమస్యలను పరిష్కరింపవలసి వుంటుంది పాకిస్థాన్ ప్రాంతాలు నిర్ణయమైనతరువాత రాజ్యాంగపరిషత్తులో సెక్షనులుగా విడిపోవలసిన అవసరం లేనేలేదు. బ్రిటిషు అమాత్యవర్గ కాన్ని అమలుపరచడానికి ఇప్పటివరకూ ప్రజల ప్రతిబంధకంగా ఉంటున్న ఈ సెక్షనుల సమస్య ఇంతటితో పరిష్కారం విపోగలదు. సమితిలో చేరే రాష్ట్రాలు, ఇప్పుడున్నవి పంజాబ్, బెంగాల్ విభజనవల్ల ఏర్పడే కొత్తవి, కూడా ఒకేరకంగా ఉంటవి కనుక రాజ్యాంగాన్ని తయారు చేయడంలో ప్రత్యేక ఇబ్బందులు ఏమీ ఉంటవు అంతేగాక బ్రిటిషు ప్రభుత్వ పథకంలో సమితి ప్రభుత్వం చాలా దుర్బలంగా ఉంటుంది. కాని ఇప్పుడు రాజ్యాంగపరిషత్తు యూనియన్ రాజ్యాంగాన్నీ, రాష్ట్రరాజ్యాంగాన్నీ, ఇష్టంవచ్చినట్లు తయారుచేయడానికి వీలు ఉంది. సర్వాధికార సమన్విత హిందూస్తాన్ రాజ్యాంగనిర్మాణం త్వరితంగాను తేలికగానూ తయారు కావడానికివీలుంది.

పంజాబ్, బెంగాల్ విభజన జరిగితీరాలి

పాకిస్తాన్ ఏర్పాటుకు మరతు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 పంజాబ్, బెంగాల్ రాష్ట్రముల విభజన జరగక, జిన్నాగారు కోరుతూ ఉన్న ప్రకారం దేశవిభజన పాధ్యంగాదని నిన్నటిరాజ్యాంగపరిషత్తుసమావేశంలో పండిట్ నెహ్రూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గార్ల ప్రసంగాలు స్పష్టంచేసినవని రాజకీయవర్గాల లభిప్రాయపడుతున్నట్లు యూనైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు. బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల విభజనకు చివరకి జిన్నాగారు అంగీకరింపవచ్చుననే తెలుస్తున్నది.

భారతయూనియన్‌లో ఉండి పోరుతు ప్రాంతములను ఒక ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పాటు చేయవలసిందని కోరుతూ వంగరాష్ట్ర శాసనసభల ప్రతిపక్షసభ్యులు వైస్రాయికి ఒక మెమొరాండంను బాధలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈలోపున ఇప్పటి మంత్రివర్గాన్ని రద్దు చేయాలనీ, సరిహద్దులు నిర్ణయం అయ్యేవరకూ పరిపాలనా యంత్రాన్ని పేరే ఏర్పాటు చేయాలనీకూడా వీరు వైస్రాయిని కోరుతారని తెలుస్తున్నది.

భారతదేశంనుండి తరలిపోవడానికి బ్రిటిష్ సైనికోద్యోగుల సన్నాహాలు

లండన్, ఏప్రిల్ 29 భారతదేశంలోని సివిల్ ఉద్యోగులకు ఏ ఏ మరతుల ననుసరించి పరిహార మివ్వాలో తెలియజేస్తూ, ఇక్కడ్డాని ఆట్లీ బహుశః రేపు కామన్సులో ఒక ప్రకటన చేయవచ్చు అన్నారావతి. ఇండియా కార్యదర్శి ఉపన్యాసాల అనంతరం కామన్సులో ఆంధ్ర చారిత్రక ప్రదర్శనశాతవాహనుని నాటి చేయవచ్చును వాయాచిత్రాలను, ప్రేజర్ వైటర్ లోయ, పైథల, తెలుగు శాసనాలను, శాతవాహ చేసిన ప్రకటన రాజుల నాణెములను సభలో ఇండియా వతీ నగరా మహా వైస్రాయ్ చేస్తాడు తయారుచేసి ప్రదర్శిస్తారు. శేషప్రభుత్వం ఒక వెంకట్రమణ తెలుపుతుంది.

అధ్యక్షుగా భారతదేశాన్నుంచి బ్రిటిషు ప్రభుత్వం ఉత్సవ యం ఫలితంగా డాక్టర్ నేతృత్వంలో సంధి వింధి తమ ప్రధాన ప్రముఖంగా ఇండియా కార్యదర్శి ఆంధ్ర యీ పరిస్థితి వర్తించినంత వరకు వ్యవహారాలు వదలి అధికార ప్రకటన సంబంధించి ఉంటుంది

1st జూన్ నాటికి భారతదేశంనుంచి తరలిపోడానికై బ్రిటిషు అధికారులు భారత సైన్యంలోని తిదితర ఉద్యోగులుచేసే సన్నాహాలు మహా చురకుగా సాగుతున్నాయని సైనిక ప్రధాన కార్యాలయముల నుంచి వెలువడి ప్రకటనమీద తెలుస్తోంది తమ్ము బ్రిటిషు సైన్యంలో బదలీ చేయించవలసిందిగా కోరుతూ 20 ఏండ్ల లోపు సైనికానుభవంగల అధికారులు పెట్టుకొన్న దరఖాస్తులను యుద్ధశాఖ కార్యాలయంవారు అంగీకరించారు. కొద్దికాలంలో వేయి ఉద్యోగులంతా బ్రిటను వెడతారు. భారతసైనిక చిట్టాన్ననుసరించి, మిగిలిన్న శెలవు పూర్తియేపోగానే వీరందరు బ్రిటిషు సైన్యంలోకి బదిలీ అవుతారు.

20 ఏండ్ల సైనికానుభవం లేనివారు, బ్రిటిషు సైన్యంలోకి బదలాయింపు కోరని బ్రిటిషు ఉద్యోగులందరూ రెగ్యులర్ సైనికోద్యోగులతోపాటు భారతదేశంలోనే ఉండిపోతారు. తమ బాధ్యతల నన్నింటిని, శాంతియుతంగా భారతీయ సైనికోద్యోగులకు ఒప్పగించడానికి వీలయ్యేటట్లు, ఈ ఉద్యోగులందరూ 1948 సంవత్సరాంతిమ మాసాలదాకా యిక్కడే ఉంటారు పోనే ఎమర్జెన్సీ కమీషనుకు చెందిన బ్రిటిషు ఉద్యోగులందరూ, ప్రస్తుతం అమలులో ఉన్న రిపాట్రియేషన్ స్కీముల ననుసరించి జూన్ తర్వాతనే వెళ్లిపోవడం, భారతదేశాన్ని విడిచిపెడుతునే ఉంటారు దీనితోపాటు, తక్కువ తరగతి బ్రిటిషు ఉద్యోగులను కాంట్రాక్టులు యీ దేశాన్నుంచి 1947 సంవత్సరాంతానికే పంపివేయడానికి తాత్కాలిక ఏర్పాట్లు జరగుతున్నాయి బ్రిటిషు సైనిక దళాలను, భారత సైన్యంలో తదితర తరగతులకు చెందిన బ్రిటిషు ఉద్యోగులను వారికుటుంబాలతో సహా భారతదేశాన్నుంచి పంపివేయడానికి సన్నాహాలు జరగుతున్నాయి

ఇండియన్ సైన్యాన్నుంచి తొలగించి బ్రిటిషు పంపుతున్న బ్రిటిషు అధికారులను తిదితర తరగతులకు చెందిన ఉద్యోగులు, యేదానూ సాప్రకారం ఎంతెంత పరిహారం యివ్వాలో నిర్ణయిస్తూ లండన్ నుంచి ఢిల్లీ నుంచి ఒకే సమయంలో అధికార ప్రకటనలు వెలువడవచ్చు.

భారతవ్యవహారాల్లో యూరప్‌రాజ్యాల ఆసక్తి

సోరెన్సెన్ ప్రకటన

లండన్, ఏప్రిల్ 29 భారతదేశ వ్యవహారాలపట్ల, స్వీడన్, ఫిన్లండు, బ్రిటిషు ఆక్రమిత జర్మనీలో ప్రజలు అమితశ్రద్ధను కన్పరుస్తున్నట్లు, ఆయా దేశాలలో ఉపన్యాసాలిస్తూ తాను సాగించిన పర్యటన సందర్భంలో తెలుసుకోగలిగానని, బ్రిటిషు పార్లమెంటు లేబరుసభ్యుడు లార్డు సోరన్సన్ ప్రకటించాడు

"జర్మనీలో నేను ముగ్గురు వ్యక్తులను కలుసుకొన్నాను గాంధీఅన్నా, గాంధీ జంఅన్నా వీరికి అమితవిశ్వాస మున్నది మహాత్ముని అహింసాతత్వాన్ని అసహాయోద్యమ సిద్ధాంతాన్ని భవిష్యత్ జర్మనీ అవలంబించాలని వారు అభిప్రాయ పడుతున్నట్లు నాకు తెలియవేశారు ఈ ముగ్గురిలో ఒకరు 9 సంవత్సరాలపాటు స్పానిష్ కారాగారశిక్ష ననుభవించాడు మరియొకడు మాజీజర్మన్ ఆఫీసరు మూడోవాడు బల్గేరియన్ దేశస్థుడు కాని ఆ దేశాన్ని వదలి జర్మనీలోనే ఉంటున్నాడు వీరు మువ్వురూ మహాత్ముని తత్వంలో సంపూర్ణమైన విశ్వాసం ఉన్నవారు తమమట్టూ చాలామంది విద్యార్థులను చేర్చుకొంటూ యీ మువ్వురు ఆ విద్యార్థులకు మహాత్ముని సిద్ధాంతాలను బోధిస్తున్నారు వారి పరిపాలనా తత్వాన్ని, సైనిక దురాక్రమణను వీరు నిరితంగా ఖండించారు"

స్వీడన్‌లోని బ్రిన్సుబిక్ హైస్కూలులో దాదాపు 800 మంది విద్యార్థులు కూడిన సభలో భారతదేశాన్ని గురించి సోరన్సన్ ఉపన్యసించాడు భారతదేశ చారిత్రక విషయాలపైనా, రాజ్యాంగసమస్యలపైనా దాదాపు 2 గంటలసేపు సోరన్సన్ ఉపన్యసించాడు. ఈ విషయాలు చెబుతుంటే ఆ విద్యార్థులంతా తుహాక్రద్ధతో విన్నారు,

జర్మను జలాంతర్గాముల కేంద్రమగు హెలిగోలాండును బ్రిటిషు నౌకాదళం నాశనంచేసిన తరువాత దృశ్యము.

అధికారదత్తతనిర్ణయానికి అనుగుణంగా సంస్థానాల్లోని బ్రిటిష్ రెసిడెన్సీల ఎత్తివేయడానికి నిర్ణయం

ఢిల్లీ, ఏప్రిల్ 29 బ్రిటిష్‌వారు భారతదేశములో తమ అధికారమునవదలుకొని, 1948 జూనుమాసంనాటికి నిష్క్రమించుటకు నిశ్చయించినట్లుగా బ్రిటిషు గవర్నమెంటు గత ఫిబ్రవరి 20 తేదీన ప్రకటన చేసియుండి, బ్రిటిషువారికి సంస్థానాధిపతులమీద సార్వభౌమాధిపత్యం కలదు. ఈ సార్వభౌమాధిపత్యమును పూర్తిగా వదులుకొనవలసినదని బ్రిటిష్ అమాత్యత్రయము గత మే 16 తేదీ ప్రకటనలో తెలియజేసి యున్నదనను.

సంస్థానాలయందు బ్రిటిష్ సార్వభౌముని తరపున ఉన్నటువంటి ఏజంట్లను రెసిడెంట్లకార్యాలయములు చాలావరకు యీ సంవత్సరము డిసెంబరు మాసాంతమునసే రద్దుచేయబడునని తెలియుచున్నది.

పెద్ద సంస్థానాలలోఉన్న రెసిడెంట్లను తొలగించుటకు ముందు వారు నిర్వహించుచున్న వ్యవహారములన్నియు సంస్థానమువారికి ఒప్పజెప్పబడును వారికి కేంద్రప్రభుత్వంతోగాని రాష్ట్రీయప్రభుత్వంతోగాని ఆయా వ్యవహారములను పరాపరి సమాలోచించుకొని పరిష్కరించుకొనుచుండవలెను. పెద్ద సంస్థానాలలో ఇట్టి సంప్రతింపులకు కాలసరి ఉద్యోగివర్గము తగినంత ఉండుటవల్ల రెసిడెంట్ల వ్యవహార ప్రసక్తివారికి ఒప్పజెప్పబడును రెసిడెంట్లు త్వరగా తమ బాధ్యతలనుండి తప్పుకోగలరు

యూదు దౌర్జన్య ఉద్యమానికి అమెరికాళ్ళోవసూళ్లు

లండన్, ఏప్రిల్ 29 స్వతంత్ర పాలస్తీనా అమెరికన్ లీగువారు, యూదు దౌర్జన్యకాండకు, అక్రమ వలసకు తోడ్పడుతూ, అవసరమైన ధనాన్ని యూనైటెడ్ స్టేట్సులో ప్రోగుచేస్తున్నారని తెలియజేస్తూ వచ్చే వార్తలనుగురించి బ్రిటిషు విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్, అమెరికాలోని బ్రిటిషు రాయబారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నాడు" అని విదేశాంగ వ్యవహారశాఖ ఉప కార్యదర్శి కామన్సులో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు

"స్వతంత్రభారతదేశంతో సరి కొత్తఒడంబడికలు చేసుకోవాలి"

సరిహద్దుజాతులకు వైస్రాయి సలహా

పెషావరు, ఏప్రిల్ 29 చరిత్రప్రసిద్ధమైన ఖయిబరుకనుమను ఈరోజున రాజప్రతినిధివచ్చి చూచినాడు. లండికోటల్ అనే ప్రాంతములో సమావేశము అయిన వివిధ ఆటవిక జాతులవారిసభలో రాజప్రతినిధి ఉపన్యసించినాడు. ఇరవైఐదు సంవత్సరాల కిందట ఈప్రాంతాన్ని రాజప్రతినిధి దండుకొలంపులో ఉంటూఉన్న రోజులలో చూచినాడు రాళ్లు గుట్టలుగా ఉండి బాటఅంతా ఒరకాటముగా ఉన్న ఈ ప్రాంతములో ఈనాడు తిరిగి కారులో వస్తూ తన పాత అనుభవాలను అన్నిటినీ స్ఫురణకు తెచ్చుకొన్నాడు.

ఖయిబర్ కనుమకు ద్వారప్రదేశముగా ఉన్న జమ్రుద్‌కు రాజప్రతినిధిగారినే ఖాసాదార్లు అందరూ ఆయనకు స్వాగతము చెప్పడానికి తుపాకులు ప్రేల్చినారు మమ్రుద్ నుంచి రాజప్రతినిధి సరాసరి చార్‌బాగ్‌కు వెళ్లినాడు. ఈ చార్‌బాగ్ ఖయిబర్ పర్వతాలలో ఉంది. అక్కడ నుంచి చూస్తే భారతదేశానికిన్నీ ఆఫ్ఘనిస్తానానికిన్నీ ఉన్న సరిహద్దునూ ఆఫ్ఘన్ పర్వతాలున్నూ కనబడుతూ ఉంటవి. ఆ చరిత్రప్రసిద్ధమయిన ప్రదేశాన్ని రాజప్రతినిధి అక్కడ నిలుచుని పరికించి చూచినాడు. అక్కడినుంచి లండికోటల్ (దండుపట్టు) కు పోయినాడు అక్కడ ఆఫ్రిడి, షిన్వారి, జకాఖెల్, మాలిదీన్, సిపాయి, సాల్‌మాని, ఖుల్లాఘోరి మొదలయిన ఆటవిక జాతులవారిప్రతినిధులు

(రెండవ పేజీ చూడుడు)

పండిట్ నెహ్రూ, ఆచార్య కృపలానీ కబురంపగా ఢిల్లీకి గాంధిజీ ప్రయాణం

అరబ్ నాయకునిపై అమెరికా ఆంక్ష

కైరో, ఏప్రిల్ 29 పాలస్తీనా చర్చలో పాల్గొనడానికై సమష్టిరాజ్యసమితి ప్రత్యేక సమావేశానికి వస్తున్న అరబ్బు ప్రతినిధివర్గసభ్యుడు గసీం ఎల్ ఖాల్లో అమెరికాలో ప్రవేశించడానికి అనుమతి నిరాకరింపబడింది. పాలస్తీనా నుంచి బహిష్కరింపబడి యీజిప్టులో ప్రవాసజీవితం గడుపుతున్న అరబ్బు అసీ, పాలస్తీనాలో ప్రవేశించడానికి బ్రిటిషు అధికారులుగూడా ఒప్పుకోలేదని — యీ కారణాలతో గసీం అమెరికాలో ప్రవేశించడానికి వీల్లేకుండా చేయబడింది

ఈయనస్థానానే ఖలీల్ జుజైరి సమష్టిరాజ్యసమితికి వెడుతున్నాడు జొర్దానోజాల్లో కైరోనుంచి న్యూయార్కుకు బయలుదేరి వెడతాడు.

కలకత్తాకు కాంగ్రెస్ మేయర్

కలకత్తా, ఏప్రిల్ 29 కలకత్తాకార్పొరేషన్ మేయరుగా కాంగ్రెసు సభ్యుడు సుధీర్‌రాయ్ చౌదరిగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

పాట్నా, ఏప్రిల్ 30 జరూరుగా ఢిల్లీ రావలసిందని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీగార్లు కబురు చేయగా గాంధీజీ ఈ ఉదయం ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఢిల్లీ వెళ్లారు డాక్టరు అమియ చక్రవర్తి, శ్రీమతి ఆభాదేవి, మనుగాంధీ కన్యలు మెక్‌గార్లు గాంధీజీ వెంట వెళ్తున్నారు.

సరిహద్దు పరిస్థితి

సంప్రతింపులకు లీగర్లకు సౌకర్యాలు

పెషావరు, ఏప్రిలు 29: ముస్లింలీగు పార్టీవారు సరిహద్దు రాష్ట్రములోని కాంగ్రెసు మంత్రివర్గము ధిక్కరిస్తూ సత్యాగ్రహము చేసినందుకై జైలులో ఉన్న బజిరి పెషావరు జైలులో ఉన్నముస్లింలీగు నాయకులు సేడుసమావేశమై ప్రస్తుత పరిస్థితినిగూర్చి చర్చించిరి ఆజకీయ ఖైదీలను విడుదలచేయుదుమని సరిహద్దురాష్ట్ర ప్రభుత్వము ఇటీవల ప్రకటన చేసినదో నిన్నటి దినమున వైస్రాయితో గవర్నరు మెథిటు హజాగంలో సంభాషణలు జరిగెను ఈ సంభాషణవల్లను ఆ ప్రకటన వల్లను ఏర్పడిన పరిస్థితులను గూర్చి పెషావరు జైలులోని ముస్లింలీగు నాయకులు చర్చించిరి

సరిహద్దు రాష్ట్రములో లీగు పార్టీచే సాగింపబడుచున్న శాసనోల్లంఘనము యథాపూర్వముగా సాగించుచునే యుండవలెనని తీర్మానించినట్లుగా తెలియుచున్నది

మహమ్మదాలీ జిన్నాగారి నాయకత్వమున తమకు సంపూర్ణమైన విశ్వాసము కలదని ప్రకటించిరి. జైలులోవున్న ముస్లింలీగునాయకులు ఢిల్లీలోఉన్న జిన్నాతోనుకలిసి కాని మాట్లాడగోరినయెడల ఆ రీతిగావారు సమావేశమై మాట్లాడగల్గుటకు తగిన సౌకర్య సదుపాయములను చేయకలసినదిగా సరిహద్దురాష్ట్ర గవర్నరును పెషావరు కమిషనరుండి వైస్రాయి ఉత్తరువులను జారీచేసెను. కాబట్టి యీక్షణమందు జరుగకలసిన సంప్రతింపులన్నియూ ఢిల్లీలో జరుగకలసియున్నదని అర్థమగుచున్నది. కాబట్టి సరిహద్దురాష్ట్రములోని ముస్లింలీగు నాయకులు జిన్నాగారితో మాట్లాడుటకై త్వరలోనే ఢిల్లీకి వెళ్లెదరని ఊహింపబడుచున్నది.

వైస్రాయి పెషావరుకు వెళ్లి అచట సరిహద్దు రాష్ట్ర గవర్నరుతో మన ప్రధాన మంత్రియగు డా॥ ఖాన్‌సాహెబుగారితోను ఇతర మంత్రులతోను మాట్లాడిరి. సరిహద్దురాష్ట్రంలోని ముఖ్యులైన పెద్ద పెద్ద గవర్నమెంటు ఆఫీసర్లతో కూడా వైస్రాయి మాట్లాడెను. అటుపిమ్మట రాష్ట్రీయముస్లింలీగు ప్రతినిధులు 12 మందితో మాట్లాడిరి. డా॥ ఖాన్‌సాహెబుగారు వైస్రాయిదంపతులకు విందొసంగిరి.

నేటి సాయంకాలం వైస్రాయి విమానం మీద లాహోరు వెళ్లెను.

వైస్రాయికి నిర్బంధితులగు లీగు నాయకుల విజ్ఞప్తి

సరిహద్దు రాష్ట్రములో నిర్బంధితులై యున్న ముస్లింలీగు నాయకులు అందరును ఒక్క జైలు బిళాలో నే ఉంచబడి నట్లయితే వారిలోవారు పరస్పరము సంప్రతింపుకొనుటకు అవకాశమందునని యు అట్టి ఏర్పాటు చేయవలసినదనియు తమ తరపున జిన్నాగారివద్దకు ఢిల్లీకి వెళ్లి మాట్లాడుటకు ప్రతినిధినిగాని ప్రతినిధివర్గమునుగాని పంపుటకు అనుమతి నొసగవలసినదనియు జైలులోనున్న లీగునాయకులు వైస్రాయిని కోరిరి. వైస్రాయి అందుకు సమ్మతించెను. అట్టి ఏర్పాటు చేయవలసినదిగా సరిహద్దు రాష్ట్ర గవర్నరుకు వైస్రాయి ఉత్తరువు చేసెను.



వి. కె. కృష్ణమీననుగారు యూరోపులో భారతదేశ రాయబారిని మదరాసు పౌరులు సన్మానించిరి. వారి కిరవైపుల అడ్వకేటుజనరల్ మెహతా గలరు.

[సన్మానవివరాలు 6 వ పేజీలో ప్రకటింపబడినది.]

సూరజ్‌మల్స్
1895 నుండి నగలవర్తకులు
రత్నాలు
313, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ వైశాఖ శు॥ ఏకాదశి
1947 సం॥ మే 1 గురువారం
సు॥ ఏకాదశి ప10-31 పూర్వాభ ఉ6-34 వర్జ్యం ప 1-45 ల 3-21 సు.
శు॥ ద్వాదశి మే 2 శుక్రవారం
సు॥ ద్వాదశి ప 9-50 ఉ6 31 వర్జ్యం ప 3-2 ల 4-39 సు.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ వైశాఖ శు॥ ఏకాదశి
గురువారము

శాతవాహన దిన ఉత్సవములు

ఆంధ్ర ఇతిహాస పరిశోధక మండలి కార్యకర్తలు శాతవాహన దినోత్సవము జరుప పూనినందుకు అభివందనీయులు. ఈఉత్సవమును శాతవాహన సామ్రాజ్యమునకు వీరమైన అమరావతియందు జరుపుటయందు విశేష ఔచిత్యమున్నది. జీర్ణావస్థలో నున్నప్పటికి, అమరావతి నాటిశాతవాహన ప్రాభవమును ప్రస్ఫుటించుచునే యున్నది. పూర్వ సామ్రాజ్య పతనానంతరము శాతవాహన చక్రవర్తులు ఇటు దక్షిణాపథము నుతను తమ ఏలుబడి క్రిందకు తెచ్చుటేగాక, అటు ఉత్తరమున మగధరాజ్య సింహాసనము కూడ అధిష్ఠించియుండిరి. మిగిలిన భరతవర్షము మ్లేచ్ఛ దండయాత్రకు లోనగుచున్ననూ శాతవాహనుల ఆధిపత్యము చెదరలేదు. వీరి కాలములో ఆంధ్రదేశము బౌద్ధ మతమునకు కేంద్రపీఠమైనది. ఆంధ్ర శిల్పుల ప్రతిభకు అజంతా గుహలు, బౌద్ధారామములు రూపము నిచ్చినవి. ప్రాకృత భాషకు ప్రకాశయుగము గనునున్నది.

మొన్న ఆంధ్ర ఇతిహాస సంశోధకమండలివారు ఏర్పాటుచేసిన ఉత్సవ సందర్భమున అమరావతి శిథిలముల మధ్య సాహిత్యపరులు, చరిత్రకారులు సమావేశమై ఈ విషయములను సంస్మరించిరి. అదివరకే అనేకులు పద్య గద్యరూపమున స్తుతించిరి. ఇవన్నియు చదివినవారికి ఆహ్లాద కారణ మగుననుటకు సందేహము లేదు. అయితే అంతకుమించి వీటి అన్నిటివల్ల నేడు కలుగు ప్రయోజనమేమిటి?

ఏమీ లేదనవచ్చును. చాలా ఉన్నదనవచ్చును. "గౌరవము" అన్న దానిలో ఏమున్నది 'గాలి' ఉన్నది అని షేక్సుపియర్ ఫాల్‌స్టాఫ్ చెప్పెను. కాని అందరూ అంత తేలికగా తృణీకారముగా "గౌరవము" అనేదానిని వ్యాఖ్యానించరు. దానిలో ఏదో బ్రహ్మాండము అంతా ఇమిడియున్నదని భ్రమించెదరు. అదే విధముగా ఎపుడో కాలగర్భమున పడిపోయిన శాతవాహనుల ప్రతిభను నేడు తలచి దానికి ఒక ఉత్సవము అనునదిఏర్పాటుచేయుట ప్రయోజన రహితమేకాక హాస్యాస్పదమనీ, దీనివల్ల ఇపుడు జరగబోవుది ఏమైన ఉన్నదా అనీ తలచేవారు ఉండవచ్చును. కాక ఈమధ్య కాలములో గతించిన నాయకులను కవులను సంస్మరించి తద్వారా కలుగు ఆనంద, ఆవేశముల మూలమున ఉత్తమాశయ సాధనకు, ఘనకార్య ఉపక్రమణకు ప్రేరేపింపవచ్చునని అనవచ్చును.

కాని ఈ రెంటికి మించిన ప్రయోజనమున్నది. పూర్వ ఇతిహాస పరిశీలనవల్ల మన జాతీయ పరిణామ వికాసము సంప్రదాయములు బోధపడగలవు. జాతి యొక్క సహజప్రకృతి బోధపడినపుడే పురోభివృద్ధి నన్వేషించుటకు నేటి సమస్యలను దాటుటకు మార్గములు గోచరింపగలవు. గతమునుండి ఆవిర్భవించినదే వర్తమానము. శాతవాహనుల సామ్రాజ్య సంకల్పము అఖిల భారత సామ్రాజ్య ప్రతిష్ఠాపన మనవచ్చును. అంతేకాని కేవలము రాజ్యతృష్ణగాదు. దేశైక్యతను భగ్నపరచుటకు ప్రయత్నములు జరుగుచున్న ఈ రోజులలో దేశ ఐక్యతను ప్రోత్సహించిన పూర్వ చరిత్ర ఉపయోగముగానుండును. అమరావతియందు సమావేశమై శాతవాహన ఉత్సవమును జరపిన చరిత్ర పరిశోధకులు తమ పరిశోధనాఫలితముగా జాతీయ ఐక్యమును ఉన్నత లక్ష్యప్రయోజనమను నిరూపించుటవల్ల ఇట్టి ఉత్సవములు సార్థకత్వము నొందగలవు. సర్వసమగ్రమైన ఆంధ్రుల చరిత్ర ఇంతవరకు సమకూర్చబడలేదు. లోపించియున్న చరిత్రఘట్టము లనేకములున్నవి. వాటి పరిశోధన అత్యవసరము. కాని దాని నిర్వహణకు కావలసిన సాధనసంపత్తి నేకరణ ప్రభుత్వ సహాయము లేనిదే సాధ్యముకాదు. శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారు చెప్పినట్లు విశ్వవిద్యాలయములు ప్రభుత్వము ఈ సందర్భమున ఎక్కువ శ్రద్ధ వహించవలసియున్నది.

ధర్మకర్తృత్వసంఘ సమావేశ పరిసమాప్తి

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 29 సమష్టి రాజ్యసమితి ధర్మకర్తృత్వసంఘం తన ఖరువారాల సమావేశాన్ని నేటితోముగించింది. సమావేశకార్య క్రమంలో సహకరించ రష్యానిరాకరించిన ఫలితంగా కొంత లోటు దోర్పడ్డప్పటికి ధర్మకర్తృత్వసంఘం కొన్ని ముఖ్యవిషయాలను ఈ సమావేశంలో సాధించగలిగింది.

కార్యక్రమనిర్ణయ నిబంధనలను జాగ్రత్తగా చర్చించి ఆమోదించడం, టాంగనికాలోని, ఇటాలియన్, జర్మన్ పౌరులు పంపిన పిటీషన్‌కు పరిశీలించడం, స్వపరిపాలనాధికార ప్రతిపత్తిని కోరుతూ పాశ్చాత్యసమోఆన్ దేశీయులు పంపిన విజ్ఞప్తిని పరిశీలించడం- ధర్మకర్తృత్వసంఘం నిర్వహించగలిగిన వాటిలో ప్రధానమైనవి.

ధర్మకర్తృత్వ పరిపాలనాధిపత్యంక్రింద ఉన్న ప్రాంతాలలోని ప్రజలు సమష్టి రాజ్యసమితికి యేవిధంగా పిటీషన్ పంపుకోవాలి? అన్న నిబంధనపై దీర్ఘచర్చ జరిగింది. ఆ ప్రాంతంపై పరిపాలన సాగిస్తున్న అధికారుల ద్వారాగాని లేక సమష్టి రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ద్వారాగాని పిటీషన్ పెట్టుకోవచ్చని అంగీకరింపబడింది.

తరువాత టాంగ్‌నీకా జర్మన్లు పంపుకొన్న విజ్ఞప్తిపై తీవ్రమైన చర్చ జరిగింది. తమ్ము తిరిగి టాంగ్‌నీకా పంపడానికి బ్రిటిషు అధికారులు చేస్తున్న యత్నానికి టాంగ్‌నీకా జర్మనులు తమ పిటీషనులో నిశితంగా అసమ్మతి తెలిపారు. టాంగ్‌నీకా జర్మనను యింకా శత్రుజాతికి చెందిన వారిగానే పరిగణిస్తున్నానని, వీరిని సంతృప్తిపరచే యత్నాన్ని తానామోదించలేననిచెప్పి, ఫ్రెంచి ప్రతినిధి సమావేశంనుంచి అసమ్మతి తెలుపుతూ నిష్క్రమించాడు. టాంగ్‌నీకాలోని జర్మనులు, ఇటాలియన్లు తనకు పంపుకొన్న విజ్ఞప్తులను త్రోసిపుచ్చడానికి యీ విషయంలో బ్రిటిషు ప్రభుత్వం తన యిచ్ఛవచ్చిన విధానాన్ననుసరించడానికి స్వేచ్ఛ యివ్వడానికి ధర్మకర్తృత్వ సంఘం నిర్ణయించింది.

స్వపరిపాలనా ప్రతిపత్తిని అడుగుతూ సోఆపుడ్ దేశీయులు పంపుకొన్న పిటిషన్‌పై తరువాత చర్చ కేంద్రీకరింపబడింది అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా దర్యాప్తు చేయించడానికి ఒక కమీషన్‌ను పంపాలని న్యూజిలాండు ప్రతినిధి ఒక సూచన చేశాడు. ఈ సూచనను సంఘం ఆమోదించింది. కాని కమీషన్‌లో యెవరెవరు సభ్యులుగా ఉండాలనే విషయంలో పేచీవచ్చింది. ధర్మకర్తృత్వ సంఘ అధ్యక్షుడు ప్రాన్సిస్ సైరీ, ఫ్రెడ్రిక్‌సన్, (బెల్జియం) గాడ్‌లో అక్కడికి పోవడానికి అంగీకరించారు. కమీషన్‌లో ఉండవలసిన మూడవసభ్యుడి విషయంలో యేమీ తేలలేదు.

ప్రాథమిక హక్కులు

పరిషత్తు ఉపసంఘ నివేదిక వివరాలు

విమర్శలకు సర్దార్ పటేల్ సమాధానం

మంగళవారం ఉదయం రాజ్యాంగపరిషత్తు న్యూఢిల్లీలో సమావేశమైనప్పుడు సర్దార్ పటేల్‌గారు ప్రాథమిక హక్కుల ఉపసంఘ నివేదికను విచారింపవలసిందని కోరుతూ ఒక ప్రతిపాదనచేశారు. నివేదికాంశములు కొన్ని నిన్న టి పత్రికలలో ప్రకటింపబడినవి. మిగతా వివరాలు, అందుపై చర్చ ఇచట ప్రచురిస్తున్నాము.

ప్రాథమికహక్కుల నివేదికలో ఈకింది ముఖ్యాంశాలనుకూడా పొందు పరిచారు: ఇవి న్యాయస్థానాలద్వారా తీర్పు చెప్పించుకోడానికి వీలైన ప్రాథమిక హక్కులు:

ఈ రాజ్యాంగం ద్వారా గ్యారంటీ ఇస్తున్న హక్కులకు ప్రతికూలంగా ప్రస్తుతం యూనియన్, భాగాలలోవున్న శాసనాలు, ప్రకటనలు, నిబంధనలు, ఆచార వ్యవహారాలు సమస్తం ఈ కొత్త హక్కులకు సంబంధించినంతవరకు రద్దయి పోయినట్లు భావించవలసివుంటుంది. ఈ కొత్త హక్కులను రద్దుచేస్తూగాని, పరిమితం చేస్తూగాని యూనియన్‌గాని, యూనియన్‌లో భాగం ఎట్టి శాసనాన్నీ చేయడానికి వీల్లేదు.

యూనియన్ భూభాగంలో జన్మించే ప్రతివ్యక్తీ, లేదా యూనియన్‌ద్వారా పౌరస్వత్వ హక్కులుపొందిన ఏ వ్యక్తీ (జూరిస్ డిక్షన్నుబట్టి) యూనియన్ పౌరుడవుతాడు.

జాతి, మత స్త్రీ పురుష వివక్షతను ప్రభుత్వం చూపడానికి వీల్లేదు.

ఈ కింది విషయాలలోకూడా జాతి మత, తెగ, స్త్రీ పురుష వివక్షతను పాటించకూడదు. (ఏ) హోటళ్లు, రెస్టరెంట్లు మొదలైన పబ్లిక్ వ్యాపార సంస్థలకు రానివ్వడం (బి) ప్రజా ద్రవ్యంతో ఏర్పడె బావులు, చెరువులు, రస్తాలు, తదితర ప్రజాపయోగ ప్రాంతాలను, సౌకర్యాలను వినియోగించడం.

పబ్లిక్ ఉద్యోగుల విషయంలోనూ, ఎలాంటి వృత్తినైనా, వ్యాపారాన్నైనా సాగించడంలోగాని సమస్త ప్రజలకూ సమానావకాశాలు వుండాలి.

ప్రభుత్వోద్యోగంలో ఏ తెగవారికైనా ప్రత్యేక సౌకర్యాలను కలుగచేయడం, మినహాయింపులు ఇవ్వడం అవసరమైతే, పైన చెప్పిన నియమం 'ప్రభుత్వానికి ఏ విధంగానూ అడ్డుపడదు. ప్రభుత్వశాఖలలో ఏ తెగకైనా, తగినంత ప్రాతినిధ్యం లేనప్పుడు, ఇట్టి సౌకర్యాలను ఇవ్వడానికి వీలుంటుందన్నమాట.

మతాన్ని బట్టి, జాతినిబట్టి, తెగనుబట్టి, స్త్రీ పురుష వివక్షతనుబట్టి, పుట్టుకనుబట్టి, జన్మస్థలాన్ని బట్టి ఏ పౌరుడూ ఆస్తిని ఆర్జించకూడదనిగాని, యూనియన్‌లో వృత్తివ్యాపారాదులను సాగించకూడదని శాసించడానికి వీల్లేదు.

ఏ స్వరూపంలో నైనప్పటికి అస్పృశ్యతను రద్దుచేసి వేయడమవుతున్నది. అస్పృశ్యతను పాటించి, నిర్బంధాన్ని కలిగించడాన్ని నేరంగా పరిగణించవలసి వుంటుంది.

యూనియన్, ప్రభుత్వం ఎవరికీ వారసత్వపు హక్కును ప్రసాదించదు. యూనియనులో ఒక పదవిని అలంకరిస్తున్న ఏ వ్యక్తి ప్రభుత్వం తరఫున ధర్మకర్తగా వున్న ఏ వ్యక్తి యూనియను ప్రభుత్వ అనుమతిలేనిదే, ఏ బహుమతినిగాని, శీతానాన్నిగాని, ఇతర పదవినిగాని, ఏ విధమైన బిరుదునుగాని అన్యరాజ్య ప్రభుత్వంవద్ద స్వీకరించకూడదు.

యూనియన్, ప్రభుత్వంగాని, యూనియన్‌లో ఒకభాగంగాని, ప్రమాదపరిస్థితి ఏర్పడిందని ప్రకటించిన తప్ప మిగతా సమయాలలో ప్రజాభద్రతకు ముప్పు రాకుండా, పైశిక ప్రవర్తనకు కట్టుబడి ఈ కింది హక్కులను అందరూ యథేచ్ఛగా అనుభవించవచ్చు. (1) వాక్ స్వాతంత్ర్యం, (2) ఏవిధమైన ఆయుధాలు దగ్గర వుంచుకోకుండా శాంతియుతంగా సమావేశాలు జరుపుకునే స్వాతంత్ర్యం, (3) యూనియన్ భూభాగమంతటా యథేచ్ఛగా సంచరించే హక్కు, (4) పౌరసంఘాలను; యూనియన్లను స్థాపించుకునే హక్కు, (5) యూనియన్ మొత్తంమీద ఏప్రాంతంలోనైనా నివాసం ఏర్పాటు చేసుకునే హక్కు, (6) ఆస్తిని ఆర్జించుకునేహక్కు, (7) యథేచ్ఛగా వృత్తి, వ్యాపార, ఉద్యోగాలనుచేసుకునేహక్కు.

మైనార్టీవర్గాలకు, తెగలకు శాసనాలు రక్షణను ఏర్పాటుచేయడానికి అవసరమైన నిబంధనలను శాసనాలద్వారా చేసుకోవచ్చు.

ఏవ్యక్తి ప్రాణాన్ని గాని, స్వేచ్ఛను గాని న్యాయశాస్త్ర రీత్యాగాక, తదితర విధంగా ఎవరూ ఉపసంహరించడానికి వీల్లేదు. యూనియన్ భూభాగంలో అందరూ న్యాయశాస్త్రరీత్యా సమానులే. పౌరులందరూ ఒకరితోఒకరు యథేచ్ఛగా వ్యాపార సంబంధ బాంధవ్యాలను పెట్టుకోవచ్చు.

యూనియన్‌లో యే భాగమైనా, యూనియన్‌లోని మిగతా భాగాలలో ఉత్పత్తి అయే సామగ్రిని దిగుమతి చేసుకునేటప్పుడు ఆయాభాగాలలో విధించే సుంకాలను, పన్నులను విధించడానికి ఈ సెక్షన్ ఏవిధంగానూ అడ్డుపడదు. ఒక యూనియన్, భాగం వ్యాపారనిబంధనల విషయంలో మరొక యూనియన్ భాగం పట్ల యెట్టిప్రత్యేకతనూ చూపకుండాఉండాలి. తోటి మానవులను దాసీలుగా విక్రయించడంగాని, నిర్బంధకార్మిక విధానాన్ని అమలుపరచడానికిగాని వీల్లేదు. ఏదైనా నేరంచేసినట్టి నేరస్థుడికి నిర్బంధ కార్మిక విధానాన్ని శిక్షగా విధించవచ్చు. ఈ నియమాన్ని ధిక్కరించడం నేరమవుతుంది.

పథ్నాలుగుసంవత్సరాలవయస్సులోపు పసివాళ్లను ఏఫ్యాక్టరీలోనూ, ఏగనిలోను ప్రమాదభరితమైన ఇతర వృత్తిలోను నియమించకూడదు.

అంతరాత్మ ప్రేరణానుసారంగా ప్రవర్తించే స్వాతంత్ర్యం అందరికీ వుంటుంది.

కృపాణధారణను సిక్కుమతంలో ఒక భాగంగా ఎంచడమవుతుంది.

ఈ హక్కులలో ఆర్థిక సంబంధమైన, ద్రవ్యసంబంధమైన, మత విశ్వాసానికి సంబంధించిన హక్కులను పైహక్కులలో ప్రస్తావించలేదు.

మతాచార స్వాతంత్ర్యానికి సంబంధించిన క్లాజును ఇందులో చేర్చినప్పటికీ, సామాజిక క్షేమం నిమిత్తం, సంఘసంస్కరణ నిమిత్తం ప్రభుత్వం ఎట్టి శాసనాలనైనా చేయవచ్చు.

కేవలం ఏ ఒక మతాన్నో, లేదా, ఒక తెగనో ఉద్ధరించడానికి ప్రజలకద్ద బలవంతాన పన్నులు వసూలు చేయకూడదు. ప్రభుత్వాధ్వర్యంకిందగాని, లేదా ప్రభుత్వధనసహాయంతోగాని నడుస్తున్న ఏ పాఠశాలలోనూ విద్యార్థులను మతప్రచారక బోధలకు హాజరుకావలసిందని బలవంతపెట్టకూడదు. ఆయా పాఠశాలల్లో జరిగే మతసంబంధమైన అర్చనల లో, ప్రార్థనలలో పాల్గొనవలసిందని నిర్బంధించకూడదు.

బలవంతంవల్లగాని, ఇతర పలుకుబడి వల్లగాని ఒకమతంలోనుంచి మరొకమతంలోకి మార్చినట్లయితే, అందుకు న్యాయశాస్త్రం సమ్మతించదు.

యూనియన్‌కు సొంతమైన భాగంలో నివసిస్తున్నవారైనప్పటికీ, అల్పసంఖ్యాకుల భాషను లిపికి, సంస్కృతికి తగిన రక్షణ వుండితీరాలి. ఇందుకుప్రతిబంధకంగా, దౌర్జన్యయుతంగా పరిణమించేశాసనాలనుచేయడం సంభవించదు. మతరీత్యాగాని, వర్గరీత్యాగాని, భాషారీత్యాగాని యూనియన్ మొత్తంమీద ఏప్రాంతంలోనైనా తమ ఇష్టంవచ్చిన విద్యాలయాలను స్థాపించుకొని, నిర్వహించుకోవచ్చు.

ఏవ్యక్తికిగాని, లేదా ఏ సంస్థకు గాని సంబంధించిన స్థిరచరాస్తులను పరిహారం ఇవ్వడానికి తగిన సదుపాయాన్ని న్యాయశాస్త్రంలో చూపించకుండా ప్రజోపయోగం నిమిత్తం తీసివేసుకోకూడదు. పరిహారం ఏవిధంగా యెంత వుండాలో కూడా స్పష్టంగా చెప్పాలి.

ఆచరణలోవున్న శాసనాలను ధిక్కరిస్తేనేగాని, వారికి అతిక్రమించడిస్తేనేగాని ఏ వ్యక్తికీ శిక్ష విధించడానికి వీల్లేదు. ఒకే నేరానికి ఒకే వ్యక్తిపై ఒకసారికంటే ఎక్కువసార్లు విచారణ జరపడానికి వీల్లేదు. ఏ క్రిమినల్ కేసులోనూ ఏ వ్యక్తినీ బలవంతానసాక్ష్యంచెప్పవలసిందని బలవంతపెట్టకూడదు.

ఇందుమూలంగా గ్యారంటీ చేస్తున్న హక్కులలో వేటినైనా అమలుపెట్టించడానికి ఆయా అధికారులద్వారా సుప్రీమ్ కోర్టును కోరడానికి అధికారం వున్నది. హేబియస్ కార్పస్ ఉత్తర్వులద్వారా సుప్రీమ్‌కోర్టుల విషయంలో ఆజ్ఞాపనలు ప్రకటించవచ్చు.

ఏ తిరుగుబాటో, లేదా దండయాత్రో లేదా అతి ప్రమాదమైన పరిస్థితో ఏర్పడి, ప్రజాశాంతి రక్షణకు అవసరమని తోస్తేతప్ప, వీటిని అపివేసే హక్కువుండదు. ఇక్కడ పొందుపరచిన హక్కులకు సాయుధ సైనికదళాలకు వర్తింపజేయడంలో వేటిని ఎంతవరకు పరిమితంచేయాలి, వేటిని రద్దుచేయాలి అనే విషయాన్ని యూనియన్, శాసనసభ చట్టనిర్మాణం ద్వారా నిర్ణయించవచ్చు.

ఈ హక్కులను వేటిని ధిక్కరించినప్పటికీ ఏవిధంగా శిక్ష విధించాలనే విషయాన్ని యూనియన్, శాసనసభ చట్టాల ద్వారా నిర్ణయిస్తుంది.

కుంజ్రూ విమర్శ

ప్రాథమిక హక్కులలో చేర్చడానికి వీల్లేని వాటినికూడా ఈనివేదికలో చేర్చారని పండిట్ హృదయనాథ్ కుంజ్రూ విమర్శించారు. కుంజ్రూ విమర్శలోని భాగాలు: "ఈనివేదికలో పొందుపరిచిన 40 క్లాజు ప్రాథమిక హక్కులలో చేరదగినది కాదు. ఇది యూనియన్‌లోని భాగాల అంతర్వ్యవహారానికి సంబంధించిన క్లాజు. ఆయా రాష్ట్రాలకు ప్రత్యేకంగా సంబంధించిన క్లాజు కాబట్టి దీనికి ప్రాథమికహక్కులలో నివేదిక స్థానం లేదు. యూనియన్, ప్రభుత్వాధికారాలను రాష్ట్ర ప్రభుత్వాధికారాలను పరిశీలించేటప్పుడు ఈ అంశాన్ని ఎత్తుకోవచ్చు.

వాక్‌స్వాతంత్ర్యానికీ, సమావేశస్వాతంత్ర్యానికీ సంబంధించిన క్లాజులలో ప్రత్యేక రక్షణల ప్రసక్తికూడా వచ్చింది. ప్రపంచంలో ప్రతిచోటా ఈ హక్కుల విషయంలో ఇట్టి రక్షణలు వుండడం పరిపాటే. కాని ఈ రక్షణల కారణంగా ఈ హక్కులు న్యాయస్థానం ఎదుటవచ్చి తీర్పు చెప్పించుకునే అర్హతను కోల్పోతున్నవి. భారతదేశంలో నివసించే పౌరులకు సాధారణ హక్కులను ప్రసాదించవచ్చు. ఐతే, వీటిని అనేక నిషేధాలతో పరిమితం చేసినట్లయితే, న్యాయస్థాన ప్రతిపాదనార్హతనుకోల్పోతవి. యూనియన్‌లో ఏ ప్రాంతంలోనైనా నివాసం ఏర్పాటుచేసుకునే హక్కును, ఆస్తి ఆర్జించే హక్కును- వృత్తి వ్యాపారాదులను సాగించుకునే హక్కును క్లాజు 'ఇ' ఇస్తున్నది. యూనియన్‌లో పౌరులకు యథేచ్ఛగా సంచరించే అధికారం వుండవలసిందేగాని, ఒకరాష్ట్ర ప్రజలు మరొకరాష్ట్రానికివెళ్లి నివాసాలు ఏర్పాటుచేసుకునే హక్కును పరిమితి వుండడం అవసరమేమోననిపిస్తున్నది. అపరిమితంగా ఒకరాష్ట్ర జనం మరొక రాష్ట్రానికి వెళ్ళదలిస్తే అందుకు సమ్మతించడం మంచిదికాదు.

ప్రస్తుతం అస్సాంరాష్ట్రాన్నే ఉదాహరణగా తీసుకోవచ్చు. ఇరుగు పొరుగు రాష్ట్రాలనుంచి అపరిమితంగా జనం అస్సాంకు వెళ్లదలిస్తే, వారిని రానివ్వవలసిందని అస్సామును నిర్బంధించడానికి వీలున్నదా?"

నివేదిక ప్రస్తుతం పరిశీలనదశలోనే వున్నదనీ, అందువల్ల పండిట్ కుంజ్రూ ఇంత ప్రతి చిన్న విషయాన్ని శల్యపరీక్ష చేయ నవసరంలేదనీ అంబేద్కర్, డా॥ పట్టాభి, ఫ్రాంక్ ఆంథోనీగారలు అన్నారు. ఇందుకు సమాధానంగా కుంజ్రూగారు తాను ఉదారణలతో సహా పరిశీలనమాత్రమే చేసి, సూచనభావాలుచెబుతున్నానన్నారు.

ప్రాథమిక హక్కుల నివేదికను ఇప్పటున పరిశీలించవలసిన అగత్యమేమీలేదనీ, మిగత ప్రాథమిక హక్కులతోపాటు ఉత్తరోత్తరా పరిశీలించవచ్చునని డా॥ అంబేద్కర్‌గారు అభిప్రాయపడ్డారు.

కమ్యూనిస్టుసభ్యుడు సోమనాథ్ లాహిరీగారు నివేదికలో పొందుపరిచిన అనేక అంశాలను విమర్శించారు. పత్రికాస్వాతంత్ర్యాన్ని ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. ఇది ఒక పోలీసువాడి దృష్టిలో వుండవలసిన ప్రాథమికహక్కులుగా వున్నదిగాని స్వతంత్రభారతదేశ దృష్టిలో వుండవలసిన ప్రాథమికహక్కులుగా లేదని కూడా లాహిరీగారు ఖండించారు.

ఇది కేవలం తాత్కాలిక నివేదికేనని, కాబట్టి, ఇన్నివ్యాఖ్యానాలకు ఎక్కడా ఆస్కారంలేదనీ, వ్యక్తిగతమైన, రాజకీయ సంబంధమయిన హక్కులను ఉత్తరోత్తరా ఎలాగూ విశదీకరించుకోవలసివుంటుందనీ ఆర్. కే. సిద్ధ్వాగారు అన్నారు.

ఇది పోలీస్‌వారి నివేదికగా వున్నదని కమ్యూనిస్టు సభ్యుడు చేసిన ఆరోపణను ఆచార్యరంగాగారు ఖండించారు. రష్యా, జర్మనులలో ఉదారదృష్టితో ఏర్పాటు చేసుకున్న ప్రాథమిక హక్కులను తమ తమ రాజ్యాంగాలలో నాజీలు, కమ్యూనిస్టులు నిరంకుశ, నియంతృత్వ ప్రభుత్వాల స్థాపనకు ఉపయోగించుకున్నదీ రంగాగారు మాచించారు. ఆయా రాజ్యాల అనుభవాలనుకూడా మన రాజ్యాంగ పరిషత్తు శ్రద్ధగా గమనించి, అక్కడ జరిగిన అపభ్రంశాలే ఇక్కడ జరగకుండా చూసుకోవడం అవసరమని సలహాయిచ్చారు.

పటేల్ సమాధానం

సర్దార్ వల్లభాయ్‌పటేల్ చర్చకు సమాధానంఇస్తూ ఇది అతకతక ప్రయత్నంవల్ల తయారైన నివేదిక కాదన్నారు. "దీన్ని తయారుచేసిన కమిటీలో ప్రముఖ న్యాయవాదులు వున్నారు. మొత్తం కమిటీసభ్యులలో రెండు దృష్టాంతాలు వున్నవి. సాధ్యమైనన్ని హక్కులను (న్యాయస్థానంలో తీర్పుచెప్పించుకోతగినట్టివి) ఈ నివేదికలో పొందుపరచడం అవసరమని కొందరి దృష్టాంతం. ఇట్టి ప్రాథమిక హక్కులను సాధ్యమైనంత పరిమితం చేయడం మంచిదని రెండవవర్గం వారి దృష్టాంతం. ఈ రెండు వర్గాల దృష్టాన్నీ తీసుకొనిమధ్యస్థంగావెళ్లి ఈనివేదికనితయారుచేశాము. ఇది తాత్కాలికనివేదికేనన్న విషయాన్ని మరచిపోకూడదు. రెండవ నివేదిక ఇంతకంటే పెద్దదిగా ఇంతకంటే ప్రధానమైనదిగా వుంటుంది. అనుబంధ నివేదిక ప్రధానమైనది. తొలినివేదిక తక్కువ ప్రాధాన్యం కలదిగా ఉండడము అసంభవము. ఈ నివేదికను మొత్తం మూడు కమిటీలవారు పరిశీలించారు.

ఇంతేగాక ఈ కమిటీలో మూడో రకము దృక్పథం గలవారుకూడా ఉన్నారు. వీరిది పోలీసులు, జైళ్లు ఉండరాదనే మతము. లాఠీ ప్రయోగము, తుపాకీ గుండ్ల ప్రయోగం పనికిరాదనీ ఆ విషయంలో సంపూర్ణ స్వాతంత్ర్యం వుండాలని వీరికోరిక. యీ వర్గంతో నేనే విధమైన ప్రమేయాన్ని పెట్టుకోలేదు.

అనేక దేశాల రాజ్యాంగాలలో ప్రాథమిక హక్కులు ఏవిధంగా ఉన్నదీ కమిటీ సభ్యులు పరిశీలించి ఈ నివేదికను తయారుచేశారు. సవరణలను, మార్పులను ప్రతిపాదించే హక్కు పరిషత్తు సభ్యులకువున్నది. కడచిన 10 గంటలలోనే 150 సవరణలు వచ్చినవి. ప్రధాన సూత్రాల విషయంలో చర్చించవలసిందేమీ లేదు; సభ్యులు ఇక క్లాజువారీ చర్చకు ఉపక్రమిస్తారని ఆశిస్తున్నాను.

క్లాజువారీ చర్చ

నూతన రాజ్యాంగంలో పొందుపరచదలచిన ప్రాతిపదిక హక్కులను సబ్ కమిటీవారు రెండు తరగతులుగా విభజించారు. ఒకటి, కోర్టుద్వారా నిలబెట్టుకోడానికి వీలైన ప్రాథమిక హక్కులు; రెండు, ప్రభుత్వముయొక్క పరిపాలనా విధానానికి ప్రాతిపదికగా ఉండవలసిన హక్కులు. ఈరెండోతరగతి హక్కులకు సంబంధించిన వివాదలను కోర్టు ఎదుటికి తీసుకురావడానికి వీలుండదు

రాజ్యాంగ పరిషత్ సభ్యులు నేడు పైకెత్తిన మొదటి తరగతి. ప్రాతిపదిక హక్కులనురించి క్లాజు వారీగా చర్చ చేశారు.

'పౌరసత్వం' (సిటిజెన్షిప్) అన్న పదాన్ని ఎలా నిర్వచించాలి అనే విషయంమీద సభలో వివాద వచ్చింది. ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించడానికి, న్యాయశాస్త్ర ప్రవీణులతో కూడిన ఒక చిన్న సంఘాన్ని అధ్యక్షుడు నామినేట్ చేయవలెనని నిర్ణయించడమైనది. పౌరసత్వాన్నిగురించి సర్దార్ పటేలు ప్రతిపాదించిన క్లాజు ఇది-"భారత సమితిలో జన్మించినటువంటిగాని, లేదా, సమితి శాసనాల ననుసరించి స్వజాతీయుడుగా పరిగణించబడే హక్కు సంపాదించినటువంటిగాని ప్రతివ్యక్తి యూనియన్ "పౌరుడు అవుతాడు."

సర్దార్ పటేలు, కె ఎమ్. మున్షీగారు ప్రతిపాదించిన ఈ క్రింది సవరణను క్లాజులో చేర్చడానికి అంగీకరించారు: "సమితి ఉత్తరోత్తరా పౌరసత్వ ప్రదానానికి సంబంధించి అదనపు నియమనిబంధనలను శాసనరీత్యా విధించవచ్చును." ఎవరు పౌరులు, ఎవరు పౌరులుకారు. అన్న విషయాన్ని నిర్ణయించకుండానే, వారికి ఇవ్వవలసిన ప్రాతిపదిక హక్కులను నిర్వచించడం నిష్ప్రయోజనమనీ, కాబట్టి సభవారు మున్ముందుగా ఈ క్లాజును ఆమోదించడం అవసరమనీ, సర్దార్ పటేలు విజ్ఞప్తిచేశాడు.

ఒరిస్సాప్రతినిధి బి. దాస్‌గారు మాట్లాడుతూ యూనియన్‌లో జన్మించిన ప్రతివ్యక్తినీ, యూనియన్ పౌరుడుగా పరిగణించడం అంత విశేషమైనపని కాదని అన్నారు. "యూనియన్‌లో జన్మించిన విజాతీయులమాట ఏమిటి? స్వదేశీయులకుండే యావత్తు అధికారాలు హక్కులు వారికికూడా ఇవ్వబడతవా?" అని ఆయన ప్రశ్నించాడు. సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్‌గారు ఉపన్యసిస్తూ, పౌరసత్వానికి సంబంధించిన ఈ క్లాజును పూర్తిగా అమెరికా రాజ్యాంగంలోఉన్న క్లాజును అనుసరించే రచించడమయినదని చెప్పాడు. పౌరసత్వాధికారం దేన్ని పురస్కరించుకొని ఇవ్వాలి అన్నవిషయమై పాశ్చాత్యదేశాలలో రెండు వేర్వేరు అభిప్రాయాలు నెలకొనిఉన్నవనీ, ఇంగ్లండు అమెరికా రాజ్యాంగాలలో జన్మస్థానాన్నిబట్టి, యూరప్‌ఖండంలోని రాజ్యాలలో జాతిరక్త సంబంధాన్ని బట్టి పౌరసత్వం ఇవ్వడం ఆచారంగా ఉన్నదనీ, ఆయన అన్నాడు. "మనం ఇప్పుడు చర్చిస్తున్న క్లాజులో ఇంగ్లండు అమెరికాల అభిప్రాయమే అనుసరించబడింది. ఇప్పటికి అమెరికాలో పుట్టిన ప్రతి భారతీయుడూ అమెరికన్ పౌరుడుగానే పరిగణింపబడుతున్నాడు. అయితే జాతీయతకు (నేచురలైజేషన్) పౌరసత్వానికి వ్యత్యాసం ఉన్నది. విదేశాలనుంచి యూనియన్‌కు రాయబారులుగా వచ్చేవారికి ఇక్కడనే సంతానం కలిగినప్పటికీ అసంతానానికి యూనియన్ పౌరసత్వం లభించదు; ఎందువల్లనవగా, "సమితి పరిపాలకు అధీనమైయుండే" వ్యక్తికి మాత్రమే పౌరసత్వంఇవ్వబడుతుందని క్లాజులో నిర్వచించబడింది. మొత్తం మీద, యూనియన్‌లో జన్మించిన విజాతీయులకుకూడా పౌరులయే అర్హతఉండాలన్న ఈక్లాజుయొక్క సారాంశం."

అధ్యక్షుడు. "విజాతీయులెవరైనా మనదేశంవచ్చి పర్యటన చేస్తుండగా వారి శిశువు జన్మించిందనుకోండి ఈ క్లాజు ప్రకారం ఆశిశువుకు పౌరసత్వం లభిస్తుందా? అట్టి శిశువులకు పౌరసత్వపు హక్కులు ఇవ్వబడజాలవని, అమెరికా సుప్రీమ్‌కోర్టు వెనక ఒకసారి తీర్పు యిచ్చింది. అయితే ఇటువంటి కేసులన్నీ క్రోడీకరించి ఈ క్లాజులోనే వివరాలన్నీ పొందుపరచడం అనవసరమని భావించాము.

అధ్యక్షుడు: "వాణిజ్యంకోసం గానీ ప్రభుత్వోద్యోగులుగానీ కొంతకాలం బట్టి ఈ దేశంలో నివసిస్తున్న విజాతీయుల సంతతిమాటఏమిటి?" సర్ అల్లాడి ఇలా సమాధానమిచ్చాడు.

"వారికి క్లాజ

శాతవాహన దినోత్సవాలు

అమరావతిలో ఆంధ్ర సామ్రాజ్యోత్సవ సభలు

డాక్టర్ వెంకట్రమణయ్య ప్రభృతుల ప్రసంగాలు

అమరావతి, ఏప్రిల్ 29 ఆంధ్రేతిహాసపరిశోధక మండలి ఆధ్వర్యం కింద ఇక్కడ శాతవాహన సామ్రాజ్య శతాబ్ద్యుత్సవములో జరిగినది.

ఆంధ్రుల పూర్వచరిత్రను సంశోధించుటకు ఈ మండలి స్థాపించబడినది.

మండలి కార్యదర్శి డా॥ మారేమండి రామారావుగారు ఈ క్రింది చరిత్రాంశములు తెలుపుతూ ఉపన్యసించిరి:

ఇప్పటికి తెలిసినంతవరకు, ఆంధ్రుల చరిత్ర శాతవాహన సామ్రాజ్యంతో ప్రారంభమౌతుంది. శాతవాహనుల సామ్రాజ్యానికి అమరావతి ప్రధాన నగరం. వింధ్య నతిక్రమించి పరిపాలించిన దాక్షిణాత్యక్షత్రపులలో శాతవాహనులొక్కరే. ఆంధ్రుల చరిత్రలో శాతవాహనుల శకం స్వర్ణయుగం. శిల్పకళ అత్యున్నతదశలోనికి వచ్చినది. వారి కాలంలోనే మహారాష్ట్రి దేశంలో గుహలలో శిల్పములను ఆంధ్రులు నిర్మించిరి. అమరావతిలో శిల్పకళా పాఠశాల స్థాపించిరి. తదాదిగా అమరావతి కళాకేంద్రమై ప్రకాశించింది. శిథిలమైన బౌద్ధస్తూపములు, మహాచైత్యము, అమరేశ్వర దేవాలయము మొదలగునవి ఆంధ్రుల శిల్పకళోన్నతి చాటుతున్నవి.

మండలి అధ్యక్షులు డి. యల్. నారాయణగా రుపన్యసించుచూ మండలి చరిత్రను గురించి చెప్పిరి. మండలి 1936 లో స్థాపితమైనది.

శ్రీ పి. శేషాద్రి శాస్త్రిగారు చరిత్రకు ఆధారాలైన కొన్ని శాసనములు శిలాఫలకలేఖనములు సంపాదించినారు. ఈ ఆధారములను ప్రచురించుటకు 1943 లో ఒక త్రైమాసికపత్రికస్థాపించబడింది. 1944 లో ప్రథమ ఆంధ్రేతిహాసిక సమావేశం గుంటూరులో జరిగింది. ఇంతవరకూ దొరికిన ఆధారముల సహాయముతో సాధ్యమైనంతవరకూ చరిత్రను తయారుచేసి గ్రంథరూపంగా ప్రచురించుటకు యత్నాలు జరగుతున్నవి.

గుంటూరు జిల్లాలోనూ, ముఖ్యంగా అమరావతిలోనూ శతాబ్దాలుగా చరిత్రలో గల్గిన మతసాంఘిక రాజకీయపరిణామాలు, చిరస్మరణీయంగా ముద్రితాలైనవని శ్రీ యస్. వి. యల్. నరసింహారావుగారు చెప్పిరి.

శ్రీ జి. దాసయ్యగారు అమరావతీ ధరణికోటల చరిత్రను సభ్యులకుజ్ఞప్తిచేసిరి. కృష్ణానదీతీర పర్యంతవ్యాప్తమైన అమరావతీ నగరంలో చరిత్రాత్మక ఘట్టాలు ఆంధ్రుల జాతి జీవనంలో చిరాంకితాలైనవి. అమరేశ్వరుని విమానం, మహాచైత్యఫలకం, కర్షక కార్మికులలో కలిసిమెలసి సంచరించి వారి కష్టసుఖాలను గ్రహించిన రాజేంద్రులు శాసాయాంబర ధారియైన భిక్షువు, పామరులకు న్యాయశాస్త్రాన్ని బోధించిన ఆచార్యుడు, శిష్యజన పరివేష్టితుడైన నాగార్జునుడు, మహాసాంఘిక బౌద్ధధర్మవ్యాప్తి హ్యూన్‌త్సాంగ్ నివసించి పఠించిన విద్యాలయం, బౌద్ధజాతక కథలును, ఆంధ్రుల జీవనాన్ని ప్రతిబింబించే శిల్పాలు ఇవన్నీ ప్రతి ఆంధ్రుని హృదయంలో గాఢంగా ముద్రింపబడినవి.

18 శతాబ్దంలో నల్లపల్లి జమీందారు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఇక్కడ స్థావరం ఏర్పరుచుకొని ఒక గ్రామాన్ని నిర్మించిరి. అదే ప్రస్తుతపు అమరావతి.

ఉపన్యాసాల అనంతరం సభ్యులు ఆంధ్ర చారిత్రక ప్రదర్శనం దర్శించిరి. శాతవాహనుని నాటి భవనాలు, శిల్పాల నాయాచిత్రాలను, పల్లవ, చాళుక్య కాకతీయ, హైహయ, తెలుగు లిపులను, పురాతన శాసనాలను, శాతవాహన, నాత్రకూటాది రాజుల నాణెములను ప్రదర్శించిరి. అమరావతీ నగర మహా చైత్యాల సాంకేతికాలను తయారుచేసి ప్రదర్శించిరి.

వెంకట్రమణయ్యగారి అధ్యక్షోపన్యాసం

ఉత్సవ సభల కధ్యక్షత వహించిన డాక్టర్ నేలటూరి వెంకట్రమణయ్యగారు తమ ప్రసంగంలు ఇలా చెప్పారు:

ఆంధ్రుల సంతతివారమని సగర్వంగా చెప్పుకొంటూన్న మనము ఒకనాడు 1600 ఏండ్లకిందట దక్షిణాపథమంతటా ఏకచ్ఛత్రాధిపత్యంగా నాలుగు శతాబ్దాలవరకూ వెల్గిన శాతవాహన సామ్రాజ్య రాజధాని శిథిల ప్రాంగణంలో ఈ నాడు సమావేశమవుటంలో చాలా ఔచిత్యమున్నది.

మౌర్యసామ్రాజ్య విచ్ఛిత్తిలో, అశోకుని మరణానంతరము, శాతవాహనులు దక్షిణాపథమంతటా తమ సామ్రాజ్యము స్థాపించి మగధ సింహాసనముకూడా అధిష్ఠించి కొన్నాళ్లు ఆ స్థానంకూడా అలంకరించారు. తక్కిన ఆర్యావర్తము మ్లేచ్ఛోద్ధతిలో మరిగిపోయినవాడు శాతవాహనుల సామ్రాజ్య మొక్కటే అచంచలంగా సుస్థిరంగా స్వతంత్రంగా నిలిచింది.

శాతవాహన పాలకులు, బ్రాహ్మణ ధర్మ నిరతులైన ఆర్యపాలకులైనప్పటికీ బౌద్ధాది మతములకుకూడా తమ ఆదరణను విస్తరింపచేశారు. బౌద్ధమతము వీరికాలంలో అమితంగా వృద్ధిపొందింది. నిజానికి వీరి పాలకత్వంలో ఆంధ్రదేశము బౌద్ధమతానికి కేంద్రీకరంగా విరాజిల్లింది. బౌద్ధభిక్షువుల ప్రపంచము మారుమూలల ఎక్కడెక్కడినుంచో బౌద్ధధర్మాలభ్యసించటానికి తీర్థపరులై ఆంధ్రదేశానికి వచ్చేవారు. నాగార్జున ఆర్యదేవాది ప్రగ్రహులకు లాంధ్ర బౌద్ధారామాలలో నివసిస్తూ, బౌద్ధమతంలో మతనయుగం స్థాపించి, అనేకమార్పులు తెచ్చారు.

బౌద్ధ ప్రాబల్యంతో, శిల్పాదికళలు, చైత్య సంఘారామ, స్తూపాదికట్టడాలు అనంతంగా దేశమంతటా వెల్లివిరిశాయి. కార్లే, నాసిక్, అజంతాగుహలవంటి ప్రాచీన శిల్పాలయాలన్నీ ఈ కాలంలో ఉద్భవించినవే. బౌద్ధ భిక్షులు, తమ మతాన్ని ప్రత్యక్షనిదర్శనాలతో ప్రచారం చేయబూనుకోటంవల్ల బుద్ధుని జీవితమూ, చర్యలు, పూర్వజన్మలు ఇత్యాదులన్నిటికీ రూపకల్పననిచ్చి, తమ సైద్ధాంతికాలు నిండా, శిల్పదృష్టిని, గోడలలో కుడ్యాలలో విరజిమ్మారు. ఆంధ్రశిల్పులకు తమ ప్రతిభను కాలాన్ని వ్యక్తపరుచుకొనేందుకు అపూర్వావకాశం లభించింది. సంపూర్ణంగా ఆ అవకాశాన్ని వారు వినియోగించుకొన్నారు. అమరావతి, భట్టిప్రోలు, జగ్గయ్యపేట, ఇత్యాది ప్రదేశాల స్తూపాలు శిథిలమైనా, అనాటికళావిశిష్టత ఏతావాపథమంటిందో మనకు చించగలమాత్రంగా తమ సంపదను మిగిల్చిపోయినయి. సాహిత్యరంగంలో కూడా శాతవాహనయుగం ప్రశస్తి గడించుకొంది. ప్రాకృతభాషా స్వర్ణయుగంగా ఆ యుగాన్ని చెప్పుకోవాలి. శాతవాహన సామ్రాట్టులు ఉత్తమ సాహిత్యాన్ని ఆదరించి పోషించడమే కాకుండా తాముకూడా స్వయంగా ప్రాకృతంలో రచనలు సాగించారు. ఆ కాలం నాటి సారస్వతం చాలా నశించిపోయినది. నాగార్జునుడు బౌద్ధ పండితుల రచనల అనువాదాలేవో కొన్నిమాత్రమే మిగిలాయి. హాలుడి సప్తశతి, లీలావతి ఇత్యాది శ్లోక సంపుటాలు కొన్ని మిగిలాయి.

శాతవాహనచరిత్రలో చాలామటుకు జీర్ణమయిపోయినందువల్ల, ప్రతి స్వల్ప విషయమూకూడా పరిశోధక పండితులకు చర్చాస్పదంగానే నిలుస్తూంది. పూర్వ సంహితకాలాల ఆంధ్రప్రాచీనతను సర్వులు సమ్మతించినా, ఆంధ్రు లెవ్వరు అనే విషయాలలో భిన్నాభిప్రాయాలు కలిగిఉన్నారు.

ఆర్యులే, అన్నదమ్ములతో పోరాడి ఒకశాఖ దక్షిణాపథానికి వచ్చి దక్షిణాపథ అనార్యజాతులలో కలిసిపోయి తొల్లి నాగరికత నవలంబించారని కొందరంటారు. అసలాంధ్రు లార్యులేకారనీ, ద్రవిడులలో ఒకరేనని, దక్షిణావర్తంలో మాత్రమే కాక ఒకనాడు హిందూస్తానమంతటా ప్రవర్తిల్లారని మరికొందరంటారు. విచిత్రమేమంటే ఈ రెండువాదాలకుగూడా ఋగ్వేద ఐతరేయ బ్రాహ్మణంలోని శునశ్శేఫ విశ్వామిత్ర ఇతిహాసంలో, పులింద పాండ్రాదులతో కలిపి, ఆంధ్రుల నుదహరించిన సూత్రమే ఆధారము. ఆ సూత్రం అనేక విధాలుగా అర్థం చెప్పుకొనేందుకు వీలుగా ఉంది. కొందరు ఆంధ్రులను ఆంధకులనే యాదవవంశీయులంటారు. బుద్ధుడైన పాహిత్యాలలో ఆంధ్రులను ఆంధకులంటూ వచ్చారు. ఈ విధంగా చూస్తే ఆంధ్రులు ఆర్యులనే వాదమే బలంగా కనిపిస్తుంది.

అసలాంధ్రుల ఆదిమవాసమేది అనేది మరోప్రశ్న. గోదావరీ కృష్ణానదీ మధ్య సముద్రతీర ప్రాంతమనీ, శాతవాహన సామ్రాజ్య సంస్థాపనకాలంలో శ్రీముఖుడు, కృష్ణుడు. పరిపాలకత్వంలో ప్రాబల్యం అందుకొని, దాసికా సమీపంలో గోదావరీ లోయదాకా తమ ప్రాబల్యం విస్తరించుకొన్నారనీ "దక్షిణాపథాధిపు"లని బిరుదు సంపాదించుకొన్నారనీ కొందరంటారు. ఈ విషయంలో కూడా చాలా అనుమానాలున్నాయి. పశ్చిమనుంచి తూర్పుకు పాకిన వింధ్యవాసు లాంధ్రులని మరికొందరంటారు. నా పాట్ కాన్లే ప్రదేశాలలో శాతవాహన శాసనాలు, మహారాష్ట్రంలో ఉన్నవన్న కారణం ఆధారంగా చూపుతారు. ఆ స్థలాలు శాతవాహన సామ్రాజ్యంలో ఉండేవనటం కంటే ఆ శాసనాలనుబట్టి ఆంధ్రులక్కడి నుంచి వచ్చినవారే అనేందుకు ఆ శాసనాలలో మరేమీ నిదర్శనాలు దొరకవు. తెలుగునాట, పూర్వ శాతవాహన శాసనాలు దొరకకపోవటంకూడా, విచారించవలసి ఉంది. ఆ నాడు ఆంధ్రుల భాషేదో తెలిసికోటానికి, అరవశతాబ్దపు పూర్వపు నిదర్శనాలేవీ లేవు. మౌర్య కాలానంతరం వింధ్య సమీపంలో ఉన్న భాష ప్రాకృతంఅని గట్టిగా చెప్పటానికి వీలు లేదు. శాసనాలుమాత్రం కొన్ని ప్రాకృతభాషలో ఉన్నమాట నిజమే. కాని అంతమాత్రాన్న మాతృభాష అదేఅని చెప్పలేము. మౌర్య సంస్కృతి ఛాయగా ప్రాకృతం మిగిలివచ్చి ఉండవచ్చును.

సోమదేవుడనువదించిన గుణాఢ్యుని బృహత్కథలో, గోదావరీతీరాన ప్రతిష్ఠానపురంలో శాతవాహన చక్రవర్తుల ఆ స్థానంలో, గుణాఢ్యుడుండేవాడు. సర్వవర్మతో స్పర్ధాశాలుడై, సర్వవర్మ చక్రవర్తి నారుసెల్లో సంస్కృతంలో పండితగుణ్ణి చేయుగలిగితే, జనపదంలో ఉన్న త్రిభాషలలోనూ, అంటే సంస్కృత ప్రాకృత, దేశభాషల్లోనూ, తనమట్టాటటం మానేస్తానని శపథం చేశాడట. దేశభాషంటే జనంలో వాడుకలో ఉన్న భాషే. ఈకథే నిజమయితే, ఆంధ్రులకు ముందు ఈ "దేశభాష" ఉండేది అనీ రానురాను తెలుగుగా మారి, పలుకులో ద్రావిడభాషల సహకారం పెంచుకొని, నేటిరూపం అంగుకొని ఉంటుంది.

ఉత్సాహవేళంలో కొందరు పండితులు మరీ అద్భుతవాదాలు లేవదీస్తున్నారు. శాతవాహను లాంధ్రులేకారని, వేరే రాజవంశస్థులనీ, వారికీ వీరికీ సంబంధమే లేదనీ అంటారు. శాతవాహన శాసనాలన్నిటిలోకీ, ముఖ్యమైనదానిలో, ఆంధ్రుల ప్రస్తావనేలేదు. వారి నాణాలలో పురాతన పురి, మహారాష్ట్రి దేశంలోనే దొరికాయి. శాతవాహనుల చివరి చివరి శాసనాలలోనూ, బల్లారి పల్లవశాసనాలలోను, ఆమండలాన్ని, కత్తహానిహారా అనీ, కత్తహానిహారావర్త, అని వ్యవహరించినా, శాతవాహనుల జన్మస్థానమీ జిల్లా అని అనేందుకు వీలులేదు. ఇవి క్రీ. శ. మూడవ శతాబ్దంనాటి శాసనాలు. వీటినిబట్టి, శాతవాహనులు బల్లారినుంచీ ఉత్తరానికి వెళ్లారనటంకంటే, సామ్రాజ్యం చితికిపోయాక ఇటు క్రిందికి వచ్చారనుకోవటమే న్యాయం. శాతవాహను లాంధ్రులమని ఎక్కడా చెప్పుకోనంత మాత్రాన ఆంధ్రేతరులంటానికి వీలులేదు. సామాన్యంగా తమ జాతివిషయం శాసనాలలో చెప్పుకోవలసిన అవసరం ఏమీలేదు. పురాణాలు, ఇతర శాసనాలు, పూర్వ నాణాలు విట్లనుబట్టి శాతవాహనులాంధ్ర వంశీయులేనని స్పష్టమౌతూనే ఉంది. పరిశోధనల ఫలితంగా 30 మంది రాజులు శ్రీముఖ, కృష్ణ, శాతకర్ణి, గౌతమీ పుత్రశాతకర్ణి, వాసిష్ఠ పుత్ర శ్రీ పులమావి, శ్రీ శివముఖ శాతకర్ణి, గౌతమీ పుత్ర యజ్ఞ శ్రీ శాతకర్ణి, వాసిష్ఠపుత్ర శ్రీ చండశాతకర్ణి, పులమావి, ఈ నామాలతో వెలసినట్లు తెలుస్తోంది. ఏస్వల్పభేదాలతోనో, భేదరహితంగానో ఈ ముప్పైనామాలూకూడా పురాణాలలో కనబడుతాయి. పురాణాల పట్టికలిచ్చిన వ్యాసకర్తలు క్రీస్తు శకారంభంనాటి శాతవాహనులు, ఆంధ్రులేనని అభిప్రాయపడినట్టు తెలుస్తుంది. పూర్వ పల్లవరాజు శివస్కందవర్మ, మైదవోలు శాసనాలలో, దనుశ్కడ (ధాన్య కటకం) ముఖ్యపట్టణం గాగల ఆంధ్రపదంపేరు వస్తుంది. ఆంధ్రపదం లేక వడుగావలి తమ తూర్పు సరిహద్దని, తమిళుల బాణపూర్వ శాసనాలలో ఉంది. బాణులు కోలారు ప్రాంతంలో రాజ్యమేలారు. నందివర్గం (నందగిరి) వారి ముఖ్యపట్టణం. ఆంధ్రపథం అక్కడినుంచి, తూర్పు సముద్రతీరం దాకా ఉందని అనుకోవచ్చు.

తుంగభద్రా, హింద్రీనదీసంగమంలో ఉన్న కర్నూలు పూర్వ ఆంధ్రికలదే. ఆంధ్రాపథానికి రత్తహానిహారా, లేక కత్తహానివర్త, అనే శాతవాహనపల్లవశాసనాలకీ సంబంధం ఎక్కడా వ్యక్తంగాలేదు. శతాహానివర్తం ఆంధ్రపథంలోదే అనుకోటానికి వీలుంది. కృష్ణాతీరాన నందికొట్కూరు (కర్నూలుజిల్లా) తాలూకాలో శాతనికోట అనే పల్లెలో జీర్ణదేవాలయ శిథిలాలు ఇత్యాదులు చాలా కనబడతాయి. 7 శతాబ్దానికి చెందిన గుట్టలు ఉన్నాయి. కాకతీయగణపతులకాలపు శాసనాలలో ఈ ఊరు శాతనికోట, అని కాకుండా, శాతవాహనికోట అని వ్యవహరింపబడింది. శాతవాహనరాజులనుంచి తప్ప ఈపేరు రావటానికి వీల్లేదు. విజయనగర సామ్రాజ్యకాలంలో ఇది బలమైన సైనిక దుర్గం. కాబట్టి శాతవాహనులనాడుకూడా కృష్ణలోయలో శాతనికోటని సైన్యస్థావంగానే పరిగణించాలి.

పురాణాలలో ఆంధ్రులు భారతదేశంలో రెండుచోట్ల ఉండేవారని తెలుస్తుంది. దక్షిణాపథంలో ఒకశాఖున్నట్టు ప్రసిద్ధమే. పురాంధ్రులని, బాహ్లికదేశ సమీపంలో రెండవశాఖఉన్నట్టు తెలుస్తుంది. డాక్టరు జయిస్వాల్‌గారు, ఆఫ్గన్ జాతులు గిల్జాయ్ ప్రాంతాల కొన్నిజాతులను ఆంధ్రేరి, లేక ఆంధ్రీ అని ఇప్పటికీ అంటారని వ్రాశారు. బార్గకు పశ్చిమాన్న ఉన్న ఆంధఖూయ్ జిల్లాకూడా, ఈ జాతి పూర్వులనే జ్ఞప్తికితెస్తుంది. ఈ రెండు జాతులూ ఒకశాఖవారనుకోగలిగినా, వేద కాలానంతరం వింధ్య సమీపంలో ఉన్న వారిలో ఒకశాఖ, ఉత్తరఆఫ్గనిస్థాన్‌కెల్లా దక్షిణాన్లో ఊహించటం కష్టం. వారికీవీరికీ సంబంధాలున్నా ఏ తెగ తెంపులయ్యాయో అసలే తెలియదు.

దక్షిణాపథ ఆంధ్రులనుగురించి మౌర్య కాలంనుంచీకూడా తెలుస్తుంది. మెగస్థనీస్ ఆంధ్రులనుగురించి కొద్దిగా వ్రాశాడు. వాళ్లకు ముప్పై ప్రాకారవలయిత పట్టణాలున్నాయనీ, లక్ష కాల్బలము, ద్విసహస్రాశ్వబలమూ, సహస్రగజబలమూ, ఒక్కొక్కకోటకుండేవనే వ్రాశాడు. చంద్రగుప్తుని కాలంలోనే వీరి సామ్రాజ్యముందని కొందరు నమ్ముతారు. పురాణాలలో బౌద్ధవాఙ్మయాలలో శాతవాహనులకు ముందు కాలంలో ఆంధ్రులని జాతులే ఉన్నాయి గాని ఆంధ్రరాజుల ప్రశంసలేదు. అశోకుని కాలంలో ఈ జాతి స్వతంత్రం గోల్పోయి పాటలీపుత్ర సామ్రాజ్యంలో కలిసిపోయారు. మౌర్యులు వీరి నెల్లా ఓడించి, పరిస్థితులేవీ తెలియవు.

ఆంధ్రులకు కళింగులకుగల సంబంధమేమిటనేది మరో ప్రశ్న. కళింగుల ప్రసక్తి, విడిగా కనబడుతూన్నప్పటికీ, ఆంధ్రులలో ఒకశాఖే అనేందుకు బలమైన కారణాలున్నాయి. కళింగ సరిహద్దులనుచూస్తే, గోదావరి, మహేంద్రగిరి కనబడుతాయి. కళింగులేర్పడ్డారు, ఈ ప్రదేశంలో వారే. పూర్వంనుంచీ, ఇక్కడివారు తెలుగే మాట్లాడేవారు. ప్రత్యేక తెలుగు సాంఘిక జీవనమే వీరికి ఉంది.

ఈ మాదిరిగా క్రీ. శ. ప్రథమ శతాబ్దాల ఆంధ్రుల చరిత్రం అసమగ్రంగానూ అసంపూర్ణంగానూ మాత్రమే తెలుస్తూంది. ఆంధ్రచారిత్ర విద్యార్థులను యిసమసము ఈ చరిత్రను పూర్తిగా పరిశోధించి వైజ్ఞానికీయవలసి ఉంది. ఆంధ్రసంస్కృతి ఏయే పరిణామములందిందీ మనము కనుగోవలసి ఉంది. ప్రభుత్వంకూడా శాసనాది పరిశోధనలను భద్రపరిచి బాధ్యతాయుతంగా చారిత్రపరిశోధనకు పాయంచేయవలసి ఉంది. మనవిజ్ఞానాలనన్నిటినీ, మనబుద్ధిసైశిత్యాలన్నిటినీ, పోగుచేసి కేంద్రీకరించుకొని కృషిచేస్తే, తప్పకుండా సఫలీకృతులం కాగలమని నే నాశిస్తున్నాను.

సరిహద్దు జాతులకు వైస్రాయి సలహా

1 వ పేజీ తరువాయి

మూడు వందలమంది సమావేశము అయినారు. ఖైబరుగుమ రాజప్రతినిధి వచ్చినందుకు వారు స్వాగతము చెప్పి వారి కోర్కెలను తెలియచేసినారు.

ఆటవికజాతులవారి కోర్కెలు

జీర్గా (ముర) నాయకుడు ఖాన్ అబ్దుల్ లతీఫ్‌ఖాన్ ఈ విధముగా చెప్పినాడు.

"రాజప్రతినిధికి స్వాగతముచెప్పడానికి సంతోషపడుతున్నాము. అచిరకాలములో ఇద్దరు రాజప్రతినిధులు మమ్ములను చూడరావడము మా మహద్భాగ్యము. గొప్ప అధికారులు ఈవిధముగా మమ్ములను చూడరావడమునుంచి ముందు ముందు మా మా జాతులవారి అభివృద్ధిని గురించి ప్రభుత్వము శ్రద్ధగహించ దలంచుకొన్నదని విశ్వసిస్తున్నాము. 2 మాసాలనాడు బ్రిటిషు ప్రధానమంత్రి చేసిన ప్రకటనములో మాజాతులను గురించిన విషయము యెత్తుకొనలేదు. అందుకు మేము ఆశ్చర్యపడ్డాము. ఏమంటే స్వేచ్ఛగా ఉంటూ ఉన్న మాజాతులవారికి, భారతదేశానికిన్నీ ఉన్న సంబంధము ఉభయత్రా చాలా ముఖ్యము అయింది.

మాజీ రాజప్రతినిధికి మా ప్రార్థనలను తెలియచెప్పినాము. మా మురాలసాంవత్సరిక సమావేశాలలో ఆవిషయాన్నే తిరిగి తిరిగి గవర్నర్‌కు తెలియచేస్తూ వచ్చినాము. మాకోర్కెల ముఖ్యాంశాలు. (1) బ్రిటిషు ప్రభుత్వమువారు భారతదేశాన్ని వదలిపెట్టి పోయే సందర్భములో బైబర్‌ను మాకు తిరిగి ఒప్పచెప్పవలెను (2) పరిపూర్ణ ప్రాతినిధ్యము ఉంటేనే తప్ప మేము అడ్వయిజరీకమిటి వారితో సంబంధముపెట్టుకోము (3) భారతదేశములో ఉన్న ఏ రాజకీయ పార్టీలకున్నూ మేము చెందకపోయినప్పటికిన్నీ మా ముస్లిము సోదరులమీద మాకు ఆదరముఉంది. భారతదేశములో ఉభయ వర్గాలవారికిన్నీ ఇప్పుడు ఏర్పడిన సంక్షోభమున్నూ ఎంత త్వరగా తీరిపోతే అందరికిన్నీ అంత సంతోషము అవుతుంది. (4) కిందటి యుద్ధములో మేము చేసిన సేవకు ఒక కొంతమొత్తము బహుమాన ముగా యిప్పించే విషయము ఆలోచిస్తామని మీకు పూర్వము ఉన్న రాజప్రతినిధి మాకు చెప్పినాడు. ఆయన చేసిన వాగ్దానాన్ని మీరు సఫలము చేస్తారని మేము నమ్ముతున్నాము. (6) కీర్తిశేషుడయిన మహమ్మద్ జమాఖాన్ యోగ్యతకున్నూ ఆయన చేసిన సేవకున్నూ ఇప్పిస్తూ వచ్చిన అలవెన్సును ఆయన వారసులకున్నూ ఇప్పించవలెనని ప్రార్థిస్తూఉన్నాము."

రాజప్రతినిధి జవాబు

ఇందుకు రాజప్రతినిధి ఈ విధముగా జవాబు చెప్పినాడు.

"ఇరవైఅయిదుసంవత్సరాలు అయిపోయినతరువాత మీతో సన్నిహిత పరిచయము చేసుకోడానికి ఈ ఖయిబరకు వచ్చినాను. ఇందుకు ఎంతో సంతోషముగాఉంది.

సాదరముతో పరిష్కారము అవుతవని అనుకోడానికి ఇదే కార్యాణము. మీరు వారికి సాయముచేయండి. వారు మీకు సాయము చేస్తారు."

మీ విషయము ఎంత ముఖ్యము అయినదో నేను తెలిసుకో గలిగినాను. అందువల్లనే నేను భారతదేశము వచ్చినతరువాత సరిహద్దు రాష్ట్రాలు చూడడానికి మొట్టమొదట బయలుదేరినాను. మీభవిష్యత్తును గురించే నేను ఆలోచించుచున్నాను.

బ్రిటిషు ప్రభుత్వము వారితో మీరు చేసుకొన్న ఒడంబడికలనుపట్టిమీకున్నూ, భారతదేశానికిన్నీ ఉన్న సంబంధము ఉత్తరత్రా భారతదేశముతో మీరు తాజాగా చేసుకొనే ఒడంబడికనుబట్టి సాగుతుంది. ఆ సమయము వచ్చినపుడు అందుకు తగిన అధికారముగలవారు మీతో సంప్రదిస్తారు. ఈ విషయము మీరు మరచిపోకండి. ప్రతి వేరానికిన్నీ రెండు పక్షాలు ఉంటవి అనే విషయము జ్ఞాపకము ఉంచుకోవలెను. తృప్తికరమైన ఒడంబడిక రెండు పక్షాల వారికిన్నీ లాభకరంగా ఉంటుంది.

మీ ముఖ్యవిషయాలకు సమాధానము.

(1) బ్రిటిషు ప్రభుత్వం వారు 1948 జూన్ మాసములో భారతదేశాన్ని వదలిపెట్టి వెళ్లిపోతారు. ఖయిబరును గురించి మీకే బాగా తెలుసును. ఇప్పుడు అమలులో ఉన్న ఒడంబడికలవల్ల మీకుచాలా లాభప్రదంగా ఉంది. మీకు అలవెన్సులు ముడుతూఉన్నవి. ఖయిబరు కనుమ దండులో మీకు ఉద్యోగాలు యిస్తున్నారు. ఖసాదార్లు మొదలయిన వారికి వేతనాలు యిస్తూఉన్నారు. అందువల్ల బ్రిటిషు వారి తదనంతరం వచ్చే అధికారవర్గము వారితో మీరు తాజాగా ఒడంబడిక చేసుకోవలెను. అందుకు సంప్రదింపులు నడుపుకొనవలసిన భారమువీది.

(2) అడ్వయిజరీ కమిటీని గురించి మీరు చెప్పింది బోధపడ్డది.

వర్గసంక్షోభము

